# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 317 | మంగళవారం 9 జూలై 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




# దర్యాప్తు జరపాల్సిందే..

*దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతున్న నీట్ యూజీ 2024 2024) లో అక్రమాలపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ పరీక్షలో పేపర్ లీకైన మాట వాస్తవమేనని అర్థమైందని కోర్టు పేర్కొంది. అయితే, ఇది 23 లక్షల మంది జీవితాలతో ముడిపడిన అంశం కాబట్టి 'నీట్ రీటెస్ట్' విషయాన్ని, తాము చివరి అవకాశంగా పరిగణిస్తామని తెలిపింది. నీట్ యూపీ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం లీకైందని, పరీక్షలో అవకతవకలు, అక్రమాలు జరిగాయని, కాబట్టి ఈ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సుప్రీంకోర్టులో మొత్తం 38 పిటిషన్‌లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. నీట్ పేపర్ లీకైందనే విషయం స్పష్టమైందని, పరీక్ష పవిత్రతను దెబ్బతీసినట్లు రుజువైనా, నేరం చేసిన వారిని గుర్తించలేకపోయినా రీ టెస్టుకు ఆదేశిస్తామని తెలిపింది.*

-2లో

- 'నీట్' పేపర్ లీకైన మాట నిజం
- దీనిపై ప్యానల్ తప్పనిసరిగా విచారణ జరపాలని స్పష్టం
- 23 లక్షల మంది జీవితాలతో ముడిపడిన అంశం అయినందున 'నీట్ రీటెస్ట్'ను తాము చివరి అవకాశంగా పరిగణిస్తాం
- లీకైన నీట్ పేపర్ ఎంతమందికి చేరిందో.. ఎలా చేరిందో గుర్తించారా..?
- కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు
- జూలై 10వ తేదీలోగా అఫిడవిట్ దాఖలను చేయాలని స్పష్టం




## సీఈసీకి తెలంగాణ కాంట్రాక్టర్ల మెర!

- 15నియోజకవర్గాల్లో ఓటర్లకు మౌలిక సౌకర్యాలు కల్పించిన కాంట్రాక్టర్లు
- ఆ పనులకు సంబంధించిన రూ.20కోట్లను ఇప్పటి వరకు చెల్లించని సీఈసీ
- ఎన్నికలు ముగిసి 6నెలలు గడిచినా.. ఇంకా బకాయిలు చెల్లించలేదని సరికాదని సీఈసీకి గోడు వెల్లబోసిన కాంట్రాక్టర్ల


# యుద్ధ ప్రాతిపదికన స్కిల్ యూనివర్సిటీలు

- స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై సీఎం సమావేశం
- 23లోపు యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో నివేదిక
- సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలి
- యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులు నిర్వహించాలనేది ముందుగా అధ్యయనం చేయాలి



హైదరాబాద్

రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాలకు ముందే ఈ నెల 23లోపు యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని పరిశ్రమల, విద్యాశాఖల అధికారులతో పాటు పారిశ్రామికరంగ ప్రముఖులకు సూచించారు. వాటిని పరిశీలించి 24గంటల్లో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో సీఎం సోమవారం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీలో స్కిల్ డెవలప్‌మెంట్‌పై సమావేశమయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు నరేందర్ రెడ్డి - మిగతా3లో



## తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృహత్తర నిర్ణయం
- ఇప్పటికే నిధులు ఖర్చు పెట్టినవి.. అసంపూర్తిగా ఉన్నవి.. గ త ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన సాగునీటి ప్రాజెక్టులను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కీలక నిర్ణయం
- వీటిలో తక్కువ ఖర్చుతో ఎ క్కువ ఆయకట్టుకు సాగునీటిని అందించే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్ర త్యేక దృష్టి



## సెకండ్ లీడర్స్‌కు ప్రాధాన్యం

- ఓటమి బాధ నుంచి పూర్తిగా తేలక ముందే నేతల జంపింగ్ లు ఆ పార్టీకి కొత్త తలనొప్పి
- ఎవరు ఎప్పుడు పార్టీ మరుతారో కూడా తెలియని పరిస్థితి
- గత కొన్ని రోజులుగా ఆ పార్టీలో ఇదే తంతు
- పార్టీలో అసలేం జరుగుతోందో అధినేతకే అంతుచిక్కని రహస్యం
  గత వారం రోజుల నుంచి కేసీఆర్ ఆయన ఫాంహౌస్ నుంచే దిద్దుబాటు చర్యలు
- ఇకపై పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న యువతకు, నేతలకు ప్రాధాన్యం

హైదరాబాద్

గతేడాది జరిగిన అసెంబ్లీ, ఇటీవలే జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఓటమి బాధ నుంచి పూర్తిగా తేలక ముందే నేతల జంపింగ్ లు ఆ పార్టీకి కొత్త తలనొప్పిని తెచ్చిపెడుతుంది. ఎవరు ఎప్పుడు పార్టీ మరుతారో కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది. గత కొన్ని రోజులుగా ఆ పార్టీలో ఇదే - మిగతా3లో

# సంక్షేమంపై వైఎస్ఆర్ ముద్ర

- రాహుల్ గాంధీని ప్రధాని చేయాలి
- ఆరు గ్యారంటీలకు వైఎస్ స్ఫూర్తి: సీఎం రేవంత్ రెడ్డి
- రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా రాణిస్తుంటే దేశ ప్రధాని పదవికి ఆయన ఒక అడుగు దూరంలో ఉన్నాడనిపిస్తోంది.
- వైఎస్ అభిమానులంతా కాంగ్రెస్‌లోకి రావాలి
- 2021 జూలై 7 న పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్నాను
- మూడేళ్లలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాం ...



హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు గాంధీ భవన్‌లో ఘనంగా జరిగాయి. వైఎస్ చిత్రపటానికి టీ కాంగ్రెస్ నేతలు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర ఇన్చార్జ్ దీపాదాస్ మున్షి కేవీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో సంక్షేమాన్ని గుర్తు చేసేది వైఎస్సార్ పాలన అని, వైఎస్ ముద్ర పేదల గుండెల్లో బలంగా ఉందని, ఆరు గ్యారంటీలకు వైఎస్ఆర్ స్ఫూర్తి అని అన్నారు. గాంధీభవన్ వైఎస్ జయంతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. వైఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కూడా ఉపయోగపడుతోంది. దేశంలో సంక్షేమం అంటే గుర్తు వచ్చే పేరు వైఎస్ఆర్. దేశంలోని అన్ని రాజకీయ పార్టీ లు, నాయకులు వైఎస్ - మిగతా3లో



## మణిపుర్‌కి వచ్చే సమయం లేదు కానీ రష్యాకు వెళ్తారా..

- గతేడాది జరిగిన హింసలో బాధితులను పరామర్శించడానికి ప్రధాని మోదీకి సమయం ఉండట్లేదు
- ఒక్కసారీ మణిపుర్‌కి రాని మోదీ.. విదేశీ పర్యటనకు వెళ్తున్నారని ఎద్దేవా
- గతేడాది కుకీ, మైతేయి తెగలకు జరిగిన హింసలో 200లకుపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు
- మోదీపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు

# దర్యాప్తు జరపాల్సిందే..

**న్యూఢిల్లీ:** నీట్ యూజీ 2024 పరీక్షల్లో అక్రమాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పేపరు లీకైన విషయం నిజమని, దీనిపై ప్యానల్ తప్పనిసరిగా విచారణ జరపాలని స్పష్టం చేసింది. 23 లక్షల మంది జీవితాలతో ముడిపడిన అంశం అయినందున 'నీట్ రీటెస్ట్'ను తాము చివరి అవకాశంగా పరిగణిస్తామని తెలిపింది. లీకైన పేపరు ఎంతమందికి చేరిందో తేల్చాల్సి ఉందని భారత ప్రధాన న్యాయమూర్తి ఝస్టిస్ డీవీ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. నీట్ యూజీ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలన్న పిటిషన్లపై సీజేఐ బెంచ్ సోమవారంనాడు విచారణ జరిపింది.



**వరుస ప్రశ్నలు సంధించిన ధర్మాసనం**

ఈ సందర్భంగా కేంద్రం, ఎన్‌టీఏపై సుప్రీంకోర్టు పలు ప్రశ్నలు సంధించింది. నీట్ పేపర్ సెట్ చేసిన తర్వాత ప్రింటింగ్ ప్రెస్‌కు ఎలా పంపించారు? ప్రిటింగ్ ప్రెస్ నుంచి పరీక్షా కేంద్రానికి ఎలా పంపారు? ఏ తేదీలతో ఈ ప్రక్రియ జరిగింది? లీకైన పేపరు ఎంతమందికి చేరింది? ఎలా చేరింది? లీకేజీతో లబ్ధి పొందిన విద్యార్థులపై ఏం చర్యలు తీసుకున్నారు? ఎంతమంది విద్యార్థుల ఫలితాలను విత్‌హెూల్డ్‌లో ఉంచారు? వీటన్నింటిపై సమగ్ర దర్యాప్తు జరాగలని ధర్మాసనం పేర్కొంది. అక్రమార్కులను గుర్తించకపోతే తిరిగి పరీక్ష నిర్వహించడం మినహా మరో మార్గం లేదని తెలిపింది.

**మరోసారి అఫిడవిట్ దాఖలు చేయండి..**

విచారణ సందర్భంగా ఒకే సెంటర్‌లో పేపర్ లీక్ అయిందని ప్రభుత్వం, పరీక్షకు మూడు గంలకు ముందు పేపర్ లీక్ అయిందని ఎన్‌టీఏ కోర్టుకు విన్నవించాయి. లోపాలను పగిగట్టేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందని ఈ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై మరోసారి అఫిడవిట్ దాఖాలు చేయాలని కేంద్రం, సీబీఐ, ఎన్‌టీఏను ధర్మాసనం ఆదేశించింది. జూలై 10వ తేదీలోగా అఫిడవిట్ దాఖలను చేయాలని స్పష్టం చేసింది. నీట్ లీకేజీ కేసుకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్‌ను అందించాలని సీబీఐని ఆదేశించింది. 67 మందికి 720 మార్కులు ఎలా వచ్చాయో విచారమ చేయాలని, ఎక్కడ పేపర్ లీకేజీ జరిగింది, పరీక్షా సమయం కంటే ఎన్ని గంటల ముందు పేపర్ లీక్ అయింది, పేపర్ ఎలా లీక్ అయ్యిందో సమగ్ర నివేదిక ఇవ్వాలని ఎన్‌టీఏను ఆదేశించింది. అనంతరం నీట్ కేసు విచారణను గురువారానికి వాయిదా వేసింది.

లీకైన నీట్ పేపర్ ఎంతమందికి చేరిందో.. ఎలా చేరిందో గుర్తిం చారా..? అని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ప్రశ్నించింది. 'లీకేజీతో లబ్ధిపొందిన విద్యార్థులపై ఏం చర్యలు తీసుకున్నారు..? ఎంతమంది విద్యార్థుల ఫలితాలను హెూల్డ్‌లో ఉంచారు..? వీటన్నింటిపై మాకు సమాధానాలు కావాలి.' అని సుప్రీంకోర్టు కేంద్రాన్ని కోరింది. నీట్ ప్రశ్నపత్రం తొలిసారి ఎప్పుడు లీకైందనే విషయాన్ని వెల్లడించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని, నీట్‌పై దర్యాప్తు ఎక్కడిదాకా వచ్చిందో వెల్లడించాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు జూలై 10వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు అఫిడవిట్‌లు దాఖలు చేయాలని సర్వోన్నత న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వం, ఎన్టీఏ, సీబీఐలకు ఆదేశాలు జారీచేసింది. కేసు తదుపరి విచారణను ఈ నెల 11కు వాయిదా వేసింది.

# 'నేను సైనికుడిని'

కాంగ్రెస్ ఎంపీ, విపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం మణిపూర్‌కి వెళ్లడానికి ముందు అస్సాంలోని కాచార్ జిల్లాలో వరద బాధితుల్ని కలుసుకున్నారు. ఫులెర్తాల్ వద్ద వరద సహాయక శిబిరాన్ని సందర్శించి.. బాధితులకు తన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా.. పార్లమెంటులో మీ ప్రతినిధినంటూ తన నిబద్ధతను నొక్కి చెప్పారు. వరదలతో దెబ్బతిన్న రాష్ట్రానికి సమగ్ర సహాయాన్ని త్వరగా అందించాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.



"నేను అస్సాం ప్రజలకు అండగా ఉన్నాను. పార్లమెంటులో నేను వారి సైనికుడిని. వరదలతో దెబ్బతిన్న ఆ రాష్ట్రానికి అన్ని విధాలుగా సహాయం, మద్దతు అందించాలని నేను కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను" అంటూ రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అస్సాంలో వరదల తీవ్ర ప్రభావాన్ని ఎత్తిచూపుతూ.. సహాయం, పునరావాసం, పరిహారంతో కూడిన తక్షణ అవసరాన్ని గాంధీ నొక్కి చెప్పారు. దీర్ఘకాలిక వరద నియంత్రణ చర్యలను పరిష్కరించేందుకు గాను.. పాన్-ఈశాన్య నీటి నిర్వహణ అథారిటీని ఏర్పాటు చేయాలని కోరారు.

ఇదే సమయంలో.. అస్సాం కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీకి క్షేత్ర పరిస్థితిని వివరించారు. ఈ వరదల కారణంగా 24 లక్షల మంది ప్రజలు ప్రభావితం అయ్యారని, 53,000 మందికి పైగా నిరాశ్రయులయ్యారని, 60 మందికి పైగా మరణించారని వెల్లడించారు. దీనిపై ఆయన స్పందిస్తూ.. "వరదలు లేని అస్సాంను తయారు చేస్తామని వాగ్దానం ఇచ్చిన బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వ నిర్వహణలోపాన్ని ఈ సంఖ్యలు ప్రతిబింబిస్తాయి" అని విరుచుకుపడ్డారు. అనంతరం.. రాష్ట్రవ్యాప్తంగా మృతుల కుటుంబాలకు సంతాపాన్ని తెలిపారు.

కాంగ్రెస్ - బీజేపీ

మరోవైపు.. రాహుల్ గాంధీ అస్సాం, మణిపూర్ పర్యటనలపై కాంగ్రెస్, బీజేపీ పార్టీల మధ్య నెట్టింట్లో మాటల యుద్ధం జరిగింది. మణిపూర్‌లో హింస చెలరేగినప్పటి నుంచి నాన్-బయోలాజికల్ ప్రధాని ఒక్కసారి కూడా అక్కడికి వెళ్లలేదని, కానీ రష్యాకు వెళ్లారని జైరాం రమేశ్ సెటైర్లు వేశారు. ఇందుకు బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియా బదులిస్తూ.. రాహుల్ 'సిక్ ట్రాజెడీ టూరిజం'లో మునిగారని.. మణిపూర్‌లో జరిగిన హింసాకాండ కాంగ్రెస్ వారసత్వమని ఆరోపణలు గుప్పించారు.

## కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్‌కు 'పరీక్ష'

**సిమ్లా, జులై 08:** మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే గతంలో ఆయన రెండు కెబినెట్లలలో పని చేసిన వారికి ఈ సారి మంత్రి పదవులు దక్కలేదు. అందులో పలువురు కీలక నేతలున్నారు. ఆ జాబితాలో బీజేపీ యువ నాయకుడు, హిమాచల్‌ప్రదేశ్ నేత అనురాగ్ ఠాకూర్ కూడా ఉన్నారు. హమీర్‌పూర్ ఎంపీగా ఆయన గెలుపొందిన.. మంత్రి పదవి కేటాయించక పోవడంపై తీవ్ర చర్చకు దారి తీసింది. అయితే రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసేందుకే కేబినెట్‌లోకి తీసుకో లేదనే ఓ చర్చ అయితే ప్రస్తుతం ఆయన అనుచరుల్లో కొనసాగుతుంది. ఇక హిమాచల్‌ప్రదేశ్ లోని మూడు అసెంబ్లీ స్థానాలకు జులై 10వ తేదీన ఉప ఎన్నిక జరగనుంది. ఈ మూడు స్థానాల్లోని రెం డు.. హమీర్‌పూర్, డెహ్రా ఆయన ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గ పరిధిలోనే ఉన్నాయి. ఇక నలాగడ్ మాత్రం సిమ్లా లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఉంది. ఉప ఎన్నిక నేపథ్యంలో ఆ యా నియోజకవర్గాల్లో అనురాగ్ సుడిగాలి ప్రచారాన్ని నిర్వహించారు. అయితే ఉప ఎన్నికల ప్రచార పర్వం.. ఈ రోజు సాయంత్రం 5.00 గంటలకు పూర్తయింది. ఈ ఉప ఎన్నిక జులై 10న జరగనుంది. జులై 13న ఉప ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. మరోవైపు ఉప ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం అన్ని చర్యలు చేట్టింది. హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీకి మొత్తం 68 స్థానాలున్నాయి. ఈ అసెంబ్లీకి 2022, డిసెంబర్‌లో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్ ఓటరు.. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో కాంగ్రెస్ పార్టీ 40 స్థానాలు, బీజేపీ 25 స్థానాలు, ఇతరులు ఒక స్థానాన్ని గెలుచుకున్నారు. అయితే మళ్లీ అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీని బలోపేతం చేసి.. అధికారంలోకి తీసుకు వచ్చేందుకే అనురాగ్ ఠాకూర్‌కు కాషాయం దళ అగ్రనేతలు మంత్రి పదవి కేటాయించ లేదని స్పష్టమవుతుంది.




## నేను ఇప్పటికీ బీజేపీతో ఉన్నా.. కర్ణాటక బహిష్కృత నేత కేఎస్ ఈశ్వరప్ప వెల్లడి

**బెంగళూరు:** తాను ఇప్పటికీ బీజేపీతోనే ఉన్నానని కర్ణాటకకు చెందిన బహిష్కృత నేత కేఎస్ ఈశ్వరప్ప తెలిపారు. సోమవారం శివమొగ్గలో మీడియాతో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం బీఎస్ యడ్యూరప్ప, ఆయన కుమారుడిపై మండిపడ్డారు. 'రాష్ట్ర బీజేపీ పగ్గాలు తండ్రీకొడుకుల వద్ద ఉండటం తప్పు. హిందూ కార్యకర్తలు, హిందుత్వవాదులకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో లోక్‌సభ ఎన్నికల్లో నేను పోటీ చేశా' అని అన్నారు. రాయన్న బ్రిగేడ్‌ను నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు చెప్పారు. అయితే దీనిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. కాగా, పార్లమెంట్‌లో హిందుత్వపై రాహుల్ గాంధీ చేసిన ప్రసంగాన్ని కేఎస్ ఈశ్వరప్ప విమర్శించారు. హిందూ సమాజాన్ని విమర్శించే సాహసం ఇంతకు ముందు ఎవరూ చేయలేదని తెలిపారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇప్పుడు హిందూ మతాన్ని టార్గెట్ చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ గౌరవప్రదంగా వ్యవహరించాలని, లేకపోతే మొత్తం హిందూ సమాజం ఆయనకు వ్యతిరేకంగా మారుతుందని హెచ్చరించారు. మరోవైపు లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్ యడ్యూరప్ప కుమారుడు బీవై రాఘవేంద్రపై స్వతంత్ర అభ్యర్థిగా కేఎస్ ఈశ్వరప్ప పోటీ చేశారు. ఆయన 30,050 ఓట్లు సాధించగా, 2.43 లక్షల ఓట్ల తేడాతో రాఘవేంద్ర విజయం సాధించారు. అయితే ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన ఈశ్వరప్పను పార్టీ నుంచి బీజేపీ బహిష్కరించింది.



## డెంగ్యూ, మలేరియా ప్రబలుతుంటే స్విమ్మింగ్ పూల్‌లో సేదతీరిన ఆరోగ్య శాఖ మంత్రి

రాష్ట్రంలో డెంగ్యూ, మలేరియా ప్రబలుతుంటే కర్నాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండూరావు స్విమ్మింగ్ పూల్‌లో సేదతీరిన వీడియోపై బీజేపీ విమర్శలు గుప్పించింది. నగరాలు నీటి కుంటలు, అపరిశుభ్రతతో నిండిపోయి, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు విజృంభిస్తుంటే పేదలకు అనుకూలమైన కాంగ్రెస్ ప్రభుత్వం స్వచ్ఛమైన స్విమ్మింగ్ పూల్‌లో తేలియాడుతోందని బీజేపీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చింది. మంత్రి స్విమ్మింగ్ చేస్తున్న వీడియోను షేర్ చేసిన బీజేపీ ఈ వీడియోకు నీటిలో విహరిస్తున్న ఆరోగ్య శాఖకు చెందిన నీరో రావు అని క్యాప్షన్ ఇచ్చింది. బీజేపీ పోస్ట్‌పై మంత్రి దీటుగా బదులిచ్చారు. స్విమ్మింగ్, ఎక్సర్‌సైజ్ తన దినచర్యలో భాగమని, బీజేపీ నేతలు కూడా వ్యాయామం చేయాలని సూచించారు. ఇది ఆరోగ్యానికి మంచిదే కాకుండా బుర్రకు కూడా పదును పెడుతుందని చెప్పారు. మీరూ స్విమ్మింగ్ చేస్తే ఇలాంటి అసత్యాలు, దారిమళ్లించే ఎత్తుగడలకు పాల్పడరని చురకలు అంటించారు. రాష్ట్రంలో డెంగ్యూ ప్రబలడం ఆందోళన రేకెత్తిస్తోందని, తాను మంగళూర్‌కు చేరుకోగానే డెంగ్యూ పరిస్థితిపైనే ముందుగా అధికారులతో సమీక్షించానని మంత్రి పేర్కొన్నారు. కాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న మంత్రి వీడియో మంగళూర్ ఇంటర్నేషనల్ స్విమ్మింగ్ పూల్‌లో రికార్డు చేశారు.



## మణిపుర్‌కి వచ్చే సమయం లేదు కానీ రష్యాకు వెళ్తారా..

**ఢిల్లీ:** మణిపుర్‌లో గతేడాది జరిగిన హింసలో బాధితులను పరామర్శించడానికి ప్రధాని మోదీకి సమయం ఉండట్లేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు. ఒక్కసారీ మణిపుర్‌కి రాని మోదీ.. విదేశీ పర్యటనకు వెళ్తున్నారని ఎద్దేవా చేశారు. సోమవారం జై రాం రమేశ్ మాట్లాడుతూ.. లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ ఇప్పటికే రెండుసార్లు మణిపుర్‌లో పర్యటించి.. మూడోసారి వెళ్తుండగా.. మోదీ రష్యా పర్యటనకు వెళ్లడమేంటని ఆయన ప్రశ్నించారు. 'నాన్ బయోలాజికల్(చలనం లేని) ప్రధాని, ఉక్రెయిన్ - రష్యా యుద్ధాన్ని ఆపానని ప్రగల్భాలు పలుకుతూ రష్యా పర్యటనకు వెళ్తున్నారు. మణిపుర్‌లో హింస చెలరేగినా.. ఒక్కసారైనా అక్కడి బాధితులను పరామర్శించలేదు. 14 నెలల్లో రాహుల్ గాంధీ మూడోసారి మణిపుర్ బాధితులను భరోసా ఇస్తున్నారు' అని జైరాం పేర్కొన్నారు.



గతేడాది కుకీ, మైతేయి తెగలకు జరిగిన హింసలో 200లకుపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. మహిళలను వివస్త్రలను చేసి రోడ్లపై ఊరేగించిన వీడియోలన్నీ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సమస్యాత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలు గస్తీ కాశాయి. అయితే ఈ హింస చెలరేగినప్పటి నుంచి మోదీ ఒక్కసారి కూడా మణిపుర్ పర్యటనకు వెళ్లలేదు. ఇదే అంశంపై విపక్ష కాంగ్రెస్ తీవ్రంగా మండిపడుతోంది.

## అధికార మదంతో విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు : ఎన్సీపీ-ఎస్సీపీ నేత

వర్లీ హిట్ అండ్ రన్ కేసుపై ఎన్సీపీ-ఎస్సీపీ నేత జితేంద్ర అవద్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇది చాలా తీవ్రమైన అంశమని, అధికారంలో ఉన్న వ్యక్తులు దుందుడుకుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. వారు దేని గురించి కలత చెందడం లేదని చెప్పారు. మహిళను కిలోమీటర్ల దూరం లాక్కెళ్లడం సిగ్గుచేటని, ఘటన అనంతరం నిందితుడు కారును వదిలేసి పరారయ్యాడని అన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం సత్వరమే చర్యలు చేపట్టాలని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గం శివసేన నేత కుమారుడు మద్యం సేవించి బీఎండబ్ల్యూ కారు డ్రైవ్ చేస్తూ స్కూటర్‌పై వెళ్తున్న భార్యాభర్తలను ఢీకొట్టిన ఘటన కలకలం రేపింది. ఈ ప్రమాదంలో మహిళ మరణించగా ఆమె భర్త గాయపడ్డాడు. కేసు నమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న శివసేన నేత కుమారుడి కోసం వెతుకుతున్నారు. ఇక ఈ ఘటనపై శివసేన (%ఖదీ%) నేత సంజయ్ రౌత్ స్పందించారు. యూపీలోని వారణాసిలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. మహారాష్ట్ర ప్రభుత్వాన్ని గూండాల ముఠా నడుపుతున్నదని తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు గాడితప్పాయని దుయ్యబట్టారు. మహారాష్ట్రలో శాంతిభద్రతలు సజావుగా సాగితే మిహిర్ షాను అరెస్ట్ చేయాలని సంజయ్ రౌత్ డిమాండ్ చేశారు.




## నెలసరి సెలవులపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు.. వాటిని కోల్పోతారన్న ధర్మాసనం

ఢిల్లీ: మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవులు కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఈ సమస్యపై పాలసీని రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించాలని కేంద్రానికి సూచించింది. రుతుక్రమ సెలవులు మంజూరు చేయడం వల్ల మహిళలు ఉద్యోగ అవకాశాలు కోల్పోయే అవకాశం ఉందని కోర్టు అభిప్రాయపడింది. వారి శ్రామిక శక్తి కూడా తగ్గిపోతుందని పేర్కొంది. "కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తీసుకోవాల్సిన విధాన నిర్ణయం ఇది. మహిళల కోసం తెచ్చిన విధానాలు అనుకోకుండా వారికి ప్రతికూలంగా మారడం మాకు ఇష్టం లేదు. పిటిషనర్ తమ అభ్యర్థనతో మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖను సంప్రదించాలి. విధానపర నిర్ణయాల్లో మేం జోక్యం చేసుకోలేం" ధర్మాసనం పేర్కొంది.



పిటిషన్ ఏంటంటే..

దేశంలో బిహార్ 1992 నుంచే అక్కడి ప్రభుత్వ మహిళ ఉద్యోగులకు రెండు రోజుల నెలసరి సెలవును ఇస్తోంది. ఈ మధ్యే కేరళ ప్రభుత్వం కూడా పాఠశాల, కళాశాల విద్యార్థినులకు మూడు రోజుల సెలవులు ప్రకటించింది. ఈ విధానాన్ని దేశమంతా అమలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కొందరు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ జరిపి తీర్పు వెలువరించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఫ్రేమ్ వర్క్ రూపొందించి నిర్ణయం తీసుకోవాలని సూచించింది.

## మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన జార?ండ్ మాజీ సీఎం చంపై సోరెన్



రాంచీ: జార?ండ్ మాజీ సీఎం చంపై సోరెన్ మళ్లీ మంత్రి అయ్యారు. హేమంత్ సోరెన్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్నారు. చంపై సోరెన్‌తోపాటు మరో పది మంది నేతలతో మంత్రులుగా జార?ండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. సీఎం హేమంత్ సోరెన్‌తో సహా 12 మంది సభ్యుల కేబినెట్‌లో కొత్త వారికి చోటు దక్కింది. కాంగ్రెస్‌కు చెందిన జమ్తారా ఎమ్మెల్యే ఇర్ఫాన్ అన్సారీ, మహాగామా ఎమ్మెల్యే దీపికా పాండే సింగ్, జేఎంఎంకు చెందిన లతేహర్ ఎమ్మెల్యే బైదినాథ్ రామ్ మంత్రులుగా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. కాగా, కాంగ్రెస్‌కు చెందిన రామేశ్వర్ ఒరాన్, బన్నా గుప్తాతో పాటు, జేఎంఎంకు చెందిన మిథిలేష్ కుమార్ ఠాకూర్, హఫీజుల్ హసన్, దీపక్ బిరువా, బేబీ దేవి, ఆర్జేడీకి చెందిన సత్యానంద్ భోక్తా తమ మంత్రి పదవులను నిలుపుకున్నారు. మరోవైపు సోమవారం ఉదయం అసెంబ్లీలో విశ్వాస పరీక్షను హేమంత్ సోరెన్ ప్రభుత్వం నెగ్గింది. అయితే ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

# యుద్ధ ప్రాతిపదికన స్కిల్ యూనివర్సిటీలు

-మొదటిపేజీ తరువాయి

పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై అధికారులు, ప్రముఖుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ప్రాంగణంలోనే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. అటు ఐటీ కంపెనీలతో పాటు ఇటు పరిశ్రమలన్నింటికీ అందుబాటులో ఉన్నందున ఈ సిటీ ప్రాంగణంలో వర్సిటీ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఐఎస్‌బీ తరహాలో ఓ బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చర్చ జరిగింది. అప్పటివరకు ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని సీఎం నిర్ణయించారు. యూనివర్సిటీలో ఏం కోర్సులు ఉండాలి.. ఎలాంటి పాఠ్యాంశాలు ఉండాలి.. పరిశ్రమల అవసరాలు తెలుసుకొని, వాటికి అనుగుణంగా యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండేందుకు ఏయే నైపుణ్యాలపై కోర్సులు నిర్వహించాలనేది ముందుగా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో, కరిక్యులమ్, కోర్సులకు సంబంధించి ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించాలని చెప్పారు. నిర్ణీత గడువు పెట్టుకొని ప్రతిపాదనలు రూపొందించాలని, కేవలం 15 రోజుల వ్యవధి ఉన్నందున ప్రతీ



ఐదురోజులకోసారి సమావేశం కావాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలా..? ప్రభుత్వమే ఈ బాధ్యతలను చేపట్టాలా? మరేదైనా విధానం అనుసరించాలా ? అనే అంశంపై పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణులైన ఒక కన్సల్టెంట్‌ను నియమించుకోవాలని, వ్యవహారాలకు పరిశ్రమలశాఖ నోడల్ డిపార్టుమెంట్‌గా వ్యవహరిస్తుందని వివరించారు.

# సంక్షేమంపై వైఎస్ఆర్ ముద్ర

-మొదటిపేజీ తరువాయి

చేసిన సంక్షేమాన్ని గుర్తు చేసుకొని అమలు చేస్తున్నారు. సంక్షేమంపై వైఎస్ఆర్ ముద్ర ఎంతో ఉంది. తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లకు స్ఫూర్తి వైఎస్ఆర్ ఆనాడు అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలే. మూసీ ప్రక్షాళన, మెట్రో రైల్, గోదావరి కృష్ణా జలాలు, హైదరాబాద్ లో పెట్టుబడుల కు కూడా వైఎస్సే స్ఫూర్తి. వైఎస్ స్ఫూర్తి ని మా ప్రభుత్వం, పార్టీ కొనసాగుతుంది. 2009 లో రెండోసారి సీఎం అయ్యాక రాహుల్ గాంధీ ని ప్రధాని కావాలన్నదే లక్ష్యం అని వైఎస్ చెప్పిన మాటలు గుర్తున్నాయి. రాహుల్ గాంధీ ప్రధాని కాకుండానే వైఎస్ మనకు దూరం అయ్యాడు. వైఎస్ స్ఫూర్తి తో దేశంలో కాంగ్రెస్ కార్యకర్తలంతా కొట్లాడి రాహుల్ ని ప్రధాని చేయాలి. వైఎస్ ఆనాడు చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు చేసిన పాదయాత్ర నే భారత్ జోడో యాత్రకు స్ఫూర్తి. ఆ నాడు వైఎస్ పాదయాత్ర రాష్ట్రంలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకు వచ్చింది. రాహుల్ పాదయాత్ర తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ లో అధికారంలోకి తెచ్చిందని అన్నారు.

రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా రాణిస్తుంటే దేశ ప్రధాని పదవికి ఆయన ఒక అడుగు దూరంలో ఉన్నాడనిపిస్తోంది. రాహుల్ ప్రధాని అయితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. వైఎస్ 75 వ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు రాహుల్ ప్రధాని కావాలన్న ప్రతిజ్ఞ తీసుకోవాలి. రాహుల్ గాంధీ కి పదవులు ముఖ్యం కాదు. అనుకుంటే 2004 నుంచి 2014 మధ్య లో పీఎం అయ్యేవారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాల్సిన అవసరం ప్రస్తుతం దేశానికి ఉంది. రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడానికి ఎవరైతే పూనుకుంటారో వారే నిజమైన వైఎస్ఆర్ అభిమానులు. వైఎస్ అభిమానులంతా కాంగ్రెస్ లోకి రావాలి. 2021 జూలై 7 న పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్నాను. మూడేళ్లలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాం ... పార్టీని అధికారంలోకి తెచ్చుకున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి పనిచేసిన 35 మంది నాయకులకు నామినేటెడ్ పదవులు ఇచ్చామని అన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా పార్టీ కోసం పని చేసిన, త్యాగం చేసిన వారికి పదవులు ఇచ్చాం. కష్టపడిన కార్యకర్తలకు అధికారంలో భాగస్వామ్యం కల్పించాలన్నదే మా ఉద్దేశం. కార్యకర్తలను కాపాడుకున్నపుడే పార్టీ బలంగా ఉంటుందని అన్నారు. .

**వెనుకడగు వేసే ప్రశ్నే లేదు**




గాంధీభవన్‌లో వైఎస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిచారు. పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు పాల్గొన్నారు. సంక్షేమ పథకాలు అంటేనే గుర్తొచ్చే పేరు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. వైఎస్ చేసిన అభివృద్ధి తెలంగాణ ప్రజలకు ఇప్పటికీ ఉపయోగపడుతోందని కొనియాడారు. రాహుల్ ప్రధాన ప్రతిపక్షంలో రాణిస్తున్నారని.. ప్రధాని పదవికి అడుగుదూరంలో ఉన్నారన్నారు. రాహుల్‌ను ప్రధానిగా చేయాలని వైఎస్ ఎప్పుడో చెప్పారని గతాన్ని గుర్తు చేశారు. జూలై 8న వైఎస్సార్ 75వ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా వైఎస్ చిత్రపటానికి పూలు వేసి సీఎం రేవంత్ నివాళి అర్పించారు. వైఎస్ అప్పట్లో ఉమ్మడి రాష్ట్రానికి పీసీసీ హోదాలో ఉన్నట్లు చెప్పారు. ఇప్పుడు అదే హోదాలో తాను నివాళులు అర్పించడం గర్వంగా ఉందన్నారు. ఆ తరువాత డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబు, దీపాదాస్ మున్షీ, ఎమ్మెల్యే దానం నాగేందర్, కేవీపీ తదితరులు కూడా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రూ. 2లక్షల రుణమాఫీ అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వెనకడుగు వేయబోమని ధీమాగా చెప్పారు. ఆగస్టు 15లోపు రైతులకు రుణమాఫీ చేసితీరుతామని భట్టి విక్రమార్క మరోసారి ప్రకటించారు. కాంగ్రెస్‌ను వీడిన నేతలందరినీ తిరిగి ఆహ్వానిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీని వీడిన పాతనేతలంతా మళ్లీ పార్టీలోకి తిరిగి రావాలన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడిన తరువాత సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. భట్టి చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తున్నట్టు చెప్పారు. భట్టి వ్యాఖ్యలను పీసీసీ చీఫ్‌గా సమర్థిస్తున్నానన్న రేవంత్.. కాంగ్రెస్‌ను వీడిన నేతలంతా తిరిగి రావాలని కోరారు. అందరం కలిసి రాహుల్‌ని ప్రధానిని చేసుకుందామంటూ పిలుపునిచ్చారు. పార్టీవీడిన నేతలకు.. వైఎస్ జయంతి వేడుకలే వేదికగా సీఎం, డిప్యూటీ సీఎంలు వెల్‌కమ్ చెప్పారు. అంతా కలిసి పనిచేద్దామంటూ పిలుపునిచ్చారు. ఇప్పటికే ఫిరాయింపులు పీక్స్‌లో కొనసాగుతున్న వేళ.. ఇద్దరు కీలక నేతలు చేసిన ఈ కామెంట్స్ రాష్ట్ర రాజకీయాల్లో కాక పుట్టిస్తున్నాయి. ఆపరేషన్ ఆకర్ష్‌కు పదునుపెట్టిన కాంగ్రెస్.. మరిన్ని చేరికలకు రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది.

# సెకండ్ లీడర్స్‌కు ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి

తంతు కొనసాగుతూ వస్తుంది. కేసీఆర్ కు అత్యంత సన్నిహితులుగా ఉన్న నేతలే పార్టీ ఫిరాయిస్తున్నారట. పార్టీలో అసలేం జరుగుతోందో అధినేతకే అంతుచిక్కని రహస్యంగా మారింది. పార్టీ మారేవాళ్లు అధినేతకు కనీస సమాచారాన్ని కూడా ఇవ్వకుండా ఫిరయిస్తున్నారట. కాగా గత వారం రోజుల నుంచి కేసీఆర్ ఆయన ఫాంహౌస్ నుంచే దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఆ పార్టీ ఎమ్మెల్యేలతో ఫాంహౌస్ లో చర్చలు జరిపారు. అందులో భాగంగానే ఇకపై పార్టీ స్ట్రాటజీ పూర్తిగా మార్చాలని కేసీఆర్ భావిస్తున్నారట. ఇకపై పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న యువతకు, నేతలకు ప్రాధాన్యం ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయించుకున్నారు.దాదాపు రెండు దశాబ్దాల పాటు తెలంగాణ రాజకీయాలను శాసిస్తూ వచ్చిన కేసీఆర్.....పార్టీ పగ్గాలు స్వయంగా ఆయన చేతబట్టి అనేక అన్యూహా విజయాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచారు. అయితే గతేడాది జరిగిన అసెంబ్లీ, ఇటీవలే జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు కేసీఆర్ ను రాజకీయంగా మరింత కుంగదీశాయి అనే చెప్పాలి. ఓటమి తరువాత కేసీఆర్ జిల్లాల వారీగా నిర్వహించిన సమీక్షా సమావేశాలు, క్షేత్ర స్థాయి నేతలతో జరిపిన చర్చలు తరువాత కేసీఆర్ ఓ కంక్లూజన్ కు వచ్చారట. అందులో భాగంగానే ఇప్పటి నుంచి ఆ పార్టీలో యువ నేతలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన వెంట నడిచిన



యువతకు కీలక బాధ్యతలు ఇవ్వాలని భావిస్తున్నారట. దీంతో పాటు ఉద్యమ సమయంలో కీలక పాత్ర వహించిన ఉద్యోగ, ఉపాధ్యాయ, వివిధ సామాజిక వర్గ నేతలకు దగ్గరయ్యేలా కేసీఆర్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారట.గతంలో వివిధ కార్పొరేషన్లు, కమిషన్ల ఛైర్మన్లు, సభ్యులుగా పని చేసి అనుభవం కలిగిన యువ నేతలను పార్టీ తరఫున జరిగే కీలక కార్యక్రమాల్లో వారికి అగ్ర తాంబూలం ఇవ్వాలని కేసీఆర్ భావిస్తున్నారు. యువ నేతల్లో ముఖ్యంగా మన్నె కృష్ణాంక్, బాల్క సుమన్, గదరీ కిషోర్, ఎర్రోళ్ల శ్రీనివాస్ వంటి ఉద్యమ నేతలకు పార్టీ కమిటీల్లో చోటు కల్పించాలని కేసీఆర్ ఆలోచిస్తున్నారు. వీటన్నిటితో పాటు ప్రస్తుతం కార్యనిర్వహాక అధ్యక్షుడుగా ఉన్న కేటీఆర్, హరీష్ రావు వంటి అగ్రనేతలను పార్టీ పరంగా విభజించి వారికి కీలక బాధ్యతలు అప్పజెప్పాలని చూస్తున్నారు. కాగా రాబోయే పార్టీ ఆవిర్భావ సభ వేడుకలను ఘనంగా నిర్వహించి, అందులో యువతకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయి కార్యకర్తలకు భరోసా ఇవ్వనున్నారు. వీటితో పాటు సోషల్ మీడియాను మునపటి కంటే ఆక్టివ్ చేసి కాంగ్రెస్, బీజేపీలను ధీటుగా ఎదుర్కోవాలని చూస్తున్నారు. మొత్తానికి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కేసీఆర్ కంకణం కట్టుకున్నారు.

## సీఈసీకి తెలంగాణ కాంట్రాక్టర్ల మెర!




తమ బకాయిలు వెంటనే చెల్లించాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌ను తెలంగాణ కాంట్రాక్టర్లు కోరారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలోని 15నియోజకవర్గాల్లో ఓటర్లకు కాంట్రాక్టర్లు మౌలిక సౌకర్యాలు కల్పించారు. ఆ పనులకు సంబంధించిన రూ. 20కోట్లను సీఈసీ ఇప్పటి వరకు చెల్లించలేదు. దీంతో పెండింగ్ బిల్లులు చెల్లించి తమను ఆదుకోవాలంటూ కాంటాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు ముగిసి 6నెలలు గడిచినా.. ఇంకా బకాయిలు చెల్లించలేదని సరికాదని సీఈసీకి గోడు వెల్లబోశారు. స్థానిక ఆర్వోలు బదిలీ కావడంతో తమను ఎవరూ పట్టించుకోవడం లేదని, బకాయిలు చెల్లించి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాము చిన్న కాంట్రాక్టర్లమని, అప్పులు చేసి మరీ ఎన్నికల్లో ఏర్పాట్లు చేశామని చెప్పుకొచ్చారు. వడ్డీల భారం పెరుగుతోందని త్వరగా బిల్లులు చెల్లించి ఆదుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘానికి విన్నవించారు.

## తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు



**హైదరాబాద్** : రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న పలు సాగునీటి ప్రాజెక్టులను వీలైనంత తొందరగా వినియోగంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారు. ఇప్పటికే నిధులు ఖర్చు పెట్టినవి.. అసంపూర్తిగా ఉన్నవి.. గ త ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన సాగునీటి ప్రాజెక్టులను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. వీటిలో తక్కువ ఖర్చుతో ఎ క్కువ ఆయకట్టుకు సాగునీటిని అందించే ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్ర త్యేక దృష్టి కేంద్రీకరించారు. అటు గోదావరి బేసిన్‌తో పాటు ఇటు కృష్ణా బేసిన్‌లో అర్ధాంతరంగా ఆగిపోయిన ప్రాజెక్టుల వివరాలన్నీ ఇరిగేషన్ ఇంజనీర్ల నుంచి ఆరా తీశారు.రైతులకు సాగునీటిని అందించాలంటే ఆయకట్టు భూములకు నీళ్లను పా రించే డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పదేండ్లలో చేపట్టిన ప్రాజెక్టులన్నీ బ్యారేజీలు, పంప్ హౌజులకే పరిమితమయ్యాయి. భారీగా అప్పులు తెచ్చి కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మించటం తప్ప మెయిన్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు, ఆయకట్టుకు నీటిని అందించే కా ల్వలు నిర్మించకుండానే వదిలేసింది. అదే తరహాలో గత ప్రభుత్వం చేపట్టిన చాలా ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. ఇటీవల పలు దఫాలుగా ఈ ప్రాజెక్టులపై చర్చించిన ముఖ్యమంత్రి తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులు, వీలైనంత తొందరగా సాగునీటిని అందించేందుకు వీలున్న ప్రాజెక్టులను చేపడితే రైతులకు మేలు జరుగుతుందని, అందుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేయాల ని అధికారులకు సూచించారు. ఇందులో భాగం గా గోదావరి బేసిన్‌లో ఉన్న నీల్వాయి ప్రాజెక్ట్, పింప్రి ప్రాజెక్టు, పాలెం వాగు, మత్తడి వాగు, ఎస్ఆర్ఎస్‌పి స్టేజీ 2, సదర్మట్ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి పనులు పూర్తి చేసేందుకు దాదాపు రూ. 241 కోట్లు ఖర్చవుతుందని, దాదాపు 48 వే ల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతుందని ఇరిగేషన్ విభాగం అంచనాలు రూపొందించింది. తక్కువ నిధులతో పూర్తయ్యే ఈ ప్రాజెక్టుల పనులను వీలైనంత తొందరగా పూర్తి చేపట్టాలని, వచ్చే ఏడాది 2025 మార్చి నాటికి వందకు వంద శాతం పనులు పూర్తి చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అందుకు వీలుగా నిర్ణీత గడువు నిర్దేశించుకోవాలని, ఆయకట్టుకు నీరందించే లక్ష్యంతో సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. నీల్వాయి ప్రాజెక్ట్ ద్వారా మంచిర్యాల జిల్లా, పింప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా నిర్మల్ జిల్లా, పాలెం వాగుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మత్తడివాగుతో ఆదిలాబాద్ జిల్లా, ఎస్సారెస్పీ స్టేజీ 2తో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, జనగాం, సూర్యాపేట జిల్లాలకు, సదర్మట్ ప్రాజెక్టుతో నిర్మల్ జిల్లాలోని రైతులకు సాగునీరు అందుతుంది.

## లోకల్ బాడీ ఎన్నికలపై కమలం గురి...

**హైదరాబాద్** : లోక్‌సభ ఎన్నికల్లో ఎనిమిది ఎంపీ స్థానాల గెలుపు జోష్ ను భారతీయ జనతా పార్టీ కంటిన్యూ చేయాలని చూస్తోంది. ఢిల్లీలో గద్దెనెక్కిన కాషాయ పార్టీకి గల్లీలో గెలుపు కోసం పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని చూస్తోంది. అందుకు బీజేపీ కార్యవర్గ సమావేశం వేదికగా కార్యాచరణ సిద్ధం చేయబోతోంది.తెలంగాణ బీజేపీ లోకల్ బాడీ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. స్థానిక సంస్థల ఎన్నికలకు క్యాడర్ ను సమాయత్తం చేయడమే ప్రధాన ఎజెండాగా పెట్టుకుని కాషాయ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించబోతుంది. ఈ నెల12న హైదరాబాద్ శివారులోని శంషాబాద్ ప్రాంతంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర కార్యవర్గ సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు ముందుగా పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. కోర్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో బీజేపీ నేతలు ప్రకటించనున్నారు. ఈ సమావేశాలకు బీజేపీ జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరయ్యే అవకాశాలున్నాయి.గ్రౌండ్ లెవల్‌లో పార్టీ బలంగా ఉంటేనే తెలంగాణలో అధికారం సాధించడం ఈజీ అవుతుందని గుర్తించిన కాషాయ పార్టీ అగ్రనేతలు.. ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. 8 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించిన తెలంగాణ బీజేపీ.. కేవలం ఢిల్లీలో గెలిచే పార్టీ అనే ముద్రను తొలగించుకుని గల్లీలో కూడా సత్తా చూడాలని కమలనాథులు భావిస్తున్నారు. రాబోయే ఆరు మాసాల వ్యవధిలోనే పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశముంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 14 శాతానికి పైగా ఓట్లు.. 8 అసెంబ్లీ స్థానాలను సాధించిన బీజేపీ.. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 35 శాతానికి పైగా ఓట్లతో 8 పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల శాతాన్ని పెంచుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. లోక్ సభ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతాన్ని తిరిగి లోకల్ బాడీలో సాధించడం బీజేపీ ముందున్న పెద్ద సవాల్. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో మాదిరిగా కొట్లాడతామని చెబుతున్నారు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్.రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో 8 స్థానాల్లో గెలిపించిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతున్నారు. తెలంగాణ నుంచి ఇద్దరికి కేంద్ర మంత్రివర్గంలో అవకాశం ఇచ్చినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు చెబుతూ మరో తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతున్నారు.

వాస్తవ నేస్తం | STATE NEWS | మంగళవారం 9 జూలై 2024 | 4

## ఘనంగా పూరి జగన్నాథ్ రథోత్సవం- ఎంపీ రఘునందన్ రావ్





**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** పూరి జగన్నాథ్ స్వామి రథోత్సవం సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావ్ హాజరై పలు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. బొల్లారం మున్సిపల్ వైస్సార్ కాలనీలోని పూరి జగన్నాథ్ దేవాలయం పూరి జగన్నాథ్ స్వామి రథోత్సవాల్లో భాగంగా ఆదివారం తెల్లవారుజామున అత్యంత కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. స్వామివారి దివ్య మంగళ రథోత్సవాన్ని ఆలయ ప్రాంగణం నుండి సర్వీస్ రోడ్ వైపు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భారీ భక్తజన సమక్షంలో పూరి జగన్నాథ్ రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూరి జగన్నాథ్ రథోత్సవ ఉత్సవంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావ్ తో కలిసి బొల్లారం మున్సిపల్ బీజేపీ నాయకులు పూరి జగన్నాథ్ స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు కేజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి, సంగారెడ్డి జిల్లా బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, సంగారెడ్డి జిల్లా బీజేపీ మహిళా మోర్చా కార్యదర్శి డి. స్రవంతి రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు టీ. రవీందర్ రెడ్డి, మున్సిపల్ బీజేపీ ఉపాధ్యక్షులు వి. శ్రీకాంత్ చారి, బిజెపి మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి మోహిత్,ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు, నిర్వాహకులు, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మరచిపోలేని మహానేత మాజీ సీఎం వైయస్సార్: నీలం మధు ముదిరాజ్






వాస్తవ నేస్తం,పటాన్చెరు: సంక్షేమంలో తనకు తానే సాటి అంటూ ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు అందించిన మరిచిపోలేని మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కంటెస్టెంట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి రాజశేఖర్రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్ గ్రామంలో ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. సంక్షేమ సారధిగా ప్రజలకు అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ కే దక్కుతుందన్నారు. రైతన్నలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మి ఉచిత విద్యుత్ని ప్రవేశపెట్టడంతో పాటు ఒకే దఫా రుణమాఫీ చేయడమే కాకుండా సాగునీటి రంగాన్ని బలోపేతం చేశారన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించారన్నారు. పేద విద్యార్థులకు ఫీజ్ రీ ఎంబర్స్మెంట్ ప్రవేశ పెట్టి ఉన్నత విద్య కలను సాకారం చేశారన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే నేటికి కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికలాంగులకు కొత్త వీల్ చైర్స్ అందించిన జిల్లా కలెక్టర్



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** కలెక్టరేట్'లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా వీల్స్ చైర్ కోసం దరఖాస్తు చేసుకున్న ఇంద్రవెల్లి మండలానికి చెందిన వికలాంగులకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా వీల్ చైర్స్ అందజేశారు. ప్రజావాణిలో 156 అర్జీలను స్వీకరించి సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజాపాలన కేంద్రాలను పరిశీలించాలని, ప్రత్యేక అధికారులుగా నియమించబడిన అధికారులు వారికి కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఫ్రై డే డ్రై డే పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న, బల్మూరి వెంకట్ ప్రభుత్వ తొత్తులు..

**హైదరాబాద్ :** 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేయాలి. ఎన్నికల్లో గెలవగానే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తామని చెప్పి రేవంత్ రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారు. గత ప్రభుత్వంలో నిరుద్యోగుల తరపున తీన్మార్ మల్లన్న కేసీఆర్ను ప్రశ్నించిండు.

## అశ్వరావు పేట ఎస్సై మృతికి కారకులైన అధికారుల చర్యలు తీసుకోవాలి

**హత్య కేసు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

**ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏర్పుల శ్రీనివాస్ డిమాండ్**



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండల ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ హైదరాబాదులో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం బాధాకరమని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏర్పుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉన్నతాధికారులు ఎస్సైని ఉద్దేశ్యకపూర్వకంగానే మానసిక వేధింపులకు గురిచేసి ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకునేలా చేశారని ఆయన విమర్శించారు. ఎస్సై శ్రీనివాస్ మృతికి కారణమైన అధికారులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సమాజంలో ఎస్సై స్థాయి అధికారికి ఇటువంటి వివక్ష ఎదుర్కొంటున్నాడంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. నేటికీ సమాజంలో దళితులపైన వివక్షలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ఎస్సై ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన నిరుద్యోగులు

**కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరుద్యోగులు నిప్పులు చెరుగుతుందని ఉంది ఆగ్రహం**

**హైదరాబాద్ :** తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరుద్యోగులు నిప్పులు చెరుగుతూనే ఉన్నారు. 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తామని చెప్పి ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి రాగానే నిలువునా మోసం చేసిందంటూ డీఎస్సీ అభ్యర్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డీఎస్సీని మూడు నెలల పాటు వాయిదా వేసి, 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. లక్డీకాపూల్లోని డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయాన్ని నిరుద్యోగులు ముట్టడించారు. ఈ సందర్భంగా ఓ యువతి కాంగ్రెస్ సర్కార్కు ఖతర్నాక్ ప్రశ్న వేసింది. రేవంత్ రెడ్డిని నిలదీసింది ఆమె. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న మమ్మల్ని అరెస్టు చేస్తున్నారు. డీఎస్సీ వాయిదా కోసమే మేం నిరసన చేస్తున్నాం. విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచించే కాంగ్రెస్ నాయకులు.. విద్యా వాలంటీర్లను నియమించుకోవాలి. మరో మూడు నెలల పాటు డీఎస్సీ పోస్టుపోన్ చేసి పరీక్షలు నిర్వహించాలి. తెలంగాణలో 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఇదే కాంగ్రెస్ నాయకులు, అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పారు. అధికారంలోకి రాగానే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు. మీరు ఇచ్చిన హామీ మేరకే మేం మెగా డీఎస్సీకి డిమాండ్ చేస్తున్నాం. మేం తీవ్రవాదులం కాదు.. విద్యార్థులం.. మమ్మల్ని ఎందుకు అరెస్టు చేస్తున్నారు.

## ప్రమాదకరంగా మారిన అంగన్వాడీ కేంద్రం



**వాస్తవ నేస్తం,భీంపూర్ :** మండలంలోని అర్లి (టీ) గ్రామంలోని 3 వ అంగన్వాడీ కేంద్రం ప్రమాదకరంగ మారింది. ఇటీవల కురుస్తున్న వర్షాలతో బిల్డింగ్ పైకప్పు నుంచి వర్షపు నీళ్లు కురుస్తుండడంతో నీళ్ళు మొత్తం అంగన్వాడీ కేంద్రంలో రావడంతో పిల్లలకు కూర్చోవడానికి, పాఠాలు చెప్పడానికి ఇబ్బంది కరంగా మారిందని అంగన్వాడీ టీచర్ నజిమ తెలిపారు. అంగన్వాడీ బిల్డింగ్ శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని అటు అంగన్వాడీ టీచర్, పిల్లల తల్లి తండ్రులు, బయపడ్తున్నారు. అధికారులు స్పందించి అంగన్వాడీ బిల్డింగ్ ను మరమ్మతులు చెయ్యాలని కోరుతున్నారు.

## గర్భిణీ స్త్రీల నమోదు సకాలంలో చేయాలి: జిల్లా ఉప వైద్యాధికారి సాధన



**వాస్తవ నేస్తం,భీంపూర్:** గర్భిణీ స్త్రీల నమోదు సకాలంలో చేయాలని,వారికి సరైన చికిత్స అందించాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ సాధన తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు..పలు రికార్డులను పరిశీలించి, రోగులకు,బాలింతలకు అందిస్తున్న చికిత్స తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాకాలం దృశ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సకాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ నిఖిల్ రాజ్,ఆరోగ్య విస్తీర్ణ అధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్,సూపర్వైజర్ గంగాధర్,సిబ్బంది మేఘ,పూర్ణిమ, విలాస్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన కోటి మణికంఠ



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మంగంపేట గ్రామానికి చెందిన నాయికోటి లక్ష్మీనారాయణ కుమారుడు నాయికోటి మణికంఠ మంగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 2023-24 లో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో 9.8 మార్కులతో ఉత్తీర్ణత సాధించి బాసరలోని త్రిబుల్ ఐటీ లో సీటు సంపాదించాడు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదివి కూడా ఇంత మంచి స్థాయికి రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## మాచిరెడ్డిపల్లి గ్రామంలో పస్కా పండుగ



**వాస్తవ నేస్తం: పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం మాచిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం పస్కా పండుగ సందర్భంగా గ్రామ సంఘ పెద్దలతోపాటు పిల్లలు, పెద్దలు, మహిళలు కలిసి ఆటల పోటీలో పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సంఘం పెద్దలు మాట్లాడుతూ.. సంవత్సరానికి ఒక్కసారి వచ్చే పస్కా పండుగకు చిన్నలు పెద్దలు అందరం కలిసి పండుగను ఆనందంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నలు పెద్దలు మహిళలు అందరూ కలసి పాల్గొన్నారు.

## గ్రూప్లో పాసైన తండ్రి, కొడుకులు

**హైదరాబాద్ :** తెలంగాణ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఫలితాలు జులూ 7న విడుదలైన సంగతి తెలిసిందే. ప్రిలిమ్స్లో రాష్ట్ర వ్యాప్తంగా 31,382 మంది అభ్యర్థులు మెయిన్స్కు అర్హత సాధించారు. అయితే తాజా ఫలితాల్లో ఖమ్మం పట్టణానికి చెందిన తండ్రి, కొడుకులు అర్హత సాధించారు. దాసరి రవికిరణ్ ముచ్చర్ల (53) అనే వ్యక్తి జాస్తిపల్లి ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన కుమారుడు మైకేల్ ఇమ్మానియేలు (25) దూర్యవిద్యలో డిగ్రీ పూర్తి చేశారు. ఇటీవల తెలంగాణలో నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్కు మైకెల్తోపాటు అతని తండ్రి రవి కిరణ్ కూడా దరఖాస్తు చేసుకున్నారు. 53 ఏళ్ల వయస్సున్న రవికిరణ్ కుమారుడికి అవసరమైన సూచనలు ఇవ్వడంతోపాటు.. తానూ పరీక్ష రాశారు. కుమారుడికి ఇన్స్పిరేషన్గా ఉండేందుకు ఆయన ఈ పరీక్ష రాశాడు. రిజర్వేషన్, ఇన్ సర్వీసు కోటాలో వయో మినహాయింపు ఉండటంతో ఆయన పరీక్ష రాయగలిగారు. అయితే అనూహ్యంగా ఆదివారం వెలువడిన ప్రిలిమ్స్ ఫలితాల్లో కుమారుడితోపాటు తండ్రి కూడా మెయిన్స్కు క్వాలిఫై కావడంతో ఒక్కసారిగా రాష్ట్రం అంతటా వీరి పేర్లు మారుమ్రోగిపోయాయి.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com